మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 29 జనవరి 2024 పేజీలు 8

# కాంగ్రెస్‌లో కొత్త జోష్

- బిజెపి, కాంగ్రెస్ మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు
- బిఆర్‌యస్‌కు అభ్యర్థులు కరువు
- లోక్‌సభ ఎన్నికల వేళ నేతల మాటల తూటాలు
- పాలమూరు జిల్లాలో పొలిటికల్ హీట్










**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అన్ని రాజకీయ పక్షాల్లో పొలిటికల్ హీట్ నెలకొంది. అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి, బిఆర్‌యస్ నాయకులు సైతం ఎన్నికల్లో పోటీచేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, మహబూబ్‌నగర్ జిల్లాలో మెజార్టీ స్థానాల్లో ఎమ్మెల్యేలుగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడం, పలు మున్సిపాల్టీలో అవిశ్వాసం ప్రవేశపెట్టి నెగ్గడంతో కాంగ్రెస్ పార్టీ జోష్‌లో ఉంది. రాబోయే ఎన్నికల్లో కూడా పోటీచేసేందుకు సై అంటుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇటు మహబూబ్‌నగర్ అటు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు అనేక మంది కాంగ్రెస్ నాయకులు సిద్ధమయ్యారు. నాగర్‌కర్నూల్ ఎస్సీ రిజర్వు స్థానం నుండి పోటీచేసేందుకు కాంగ్రెస్‌లో ఆశావాహుల సంఖ్య పెరుగుతుంది. మహబూబ్‌నగర్‌లోను ప్రస్తుతానికి ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు డా॥ చల్లా వంశిచంద్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. కాంగ్రెస్‌కు ధీటుగా బిజెపి కూడా పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత బిఆర్‌యస్ నేతలు ఇప్పుడు ఇప్పుడే తేరుకుంటున్నారు. బిజెపి కాంగ్రెస్ నేతల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు చేస్తున్నారు. ఈ రెండు పార్టీలు హుశారుగా ఉంటే బిఆర్‌యస్ మాత్రం స్తబ్దతగా ఉంది. దీంతో ఈ పార్టీకి అభ్యర్థులు కరువు అయ్యారా అనే సందేహం కలుగుతుంది. ఇప్పుడు పొలిటికల్ హీట్ పెరగడంతో రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఏ ఏ పార్టీల మధ్య ప్రధాన పోటీ ఉంటుందనే విషయంపై రాజకీయ విశ్లేషకులు తర్జన భర్జన పడుతున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ నుండి మహబూబ్‌నగర్ పార్లమెంటు స్థానానికి పోటీచేసే డా॥ చల్లా వంశిచంద్ రెడ్డి, బిజెపి జాతీయ ఉపాధ్యాక్షురాలు డి.కె. అరుణ మధ్య మాటల యుద్ధం సవాళ్లు, ప్రతి సవాళు కొనసాగడంతో రాజకీయ వాతావరణం నెలకొంది. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ తరపున గతంలో పోటీచేసేందుకు డికె అరుణ రూ. 15 కోట్లు అడిగిందని ఇది వాస్తవం అని తాను ఈ విషయంలో ఏ రామాలయంలోనైనా దేవుడిపై ప్రమాణం చేస్తానని వంశి చంద్‌రెడ్డి సవాల్ విసిరాడు. ఇందుకు డికె అరుణ కూడా స్పందించి ఈ సవాల్‌ను స్వీకరిస్తున్నాను. అయినప్పటికిని వంశి ఆరోపణలను పట్టించుకోను అని బదులు ఇచ్చారు. నేడు ఆదివారం మహబూబ్‌నగర్‌లోని శ్రీరామాలయం వద్ద వంశి చంద్‌రెడ్డితో పాటు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరి తదితర కాంగ్రెస్ నాయకులతో కలసి ప్రమాణం చేసేందుకు వచ్చారు. డికె అరుణ మాత్రం రాకపోవడంతో వంశి చంద్‌రెడ్డి రాముని పాదాలను తాకి మరోసారి తాను చేసిన ఆరోపణలు వాస్తవమని మరోసారి ప్రమాణం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతు తాను మాట నిలబెట్టుకున్నాను, డికె అరుణ ఎందుకు రాలేదో ఆమెనే అడగండి అంటూ సమాధానం చెప్పారు. ఇలా ఉండగా కాంగ్రెస్ నుండి వంశి చంద్ అభ్యర్థిత్వం దాదాపు ఖారారు అయిందని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. చివరి నిమిషంలో మరో పేరు రావచ్చు అని కూడా వారు అంటున్నారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త మన్నె జీవన్‌రెడ్డి మహబూబ్‌నగర్ నుండి పోటీచేసేందుకు అవకాశాలు ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. నాగర్‌కర్నూల్ నుండి ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధి డా॥ మల్లురవి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాజీ ఎంపి డా॥ మంద జగన్నాథంలు కాంగ్రాస్ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. బిజెపి విషయానికి వస్తే మహబూబ్‌నగర్ నుండి మాజీ మంత్రి డికె అరుణ, మాజీ ఎంపి ఎపి జితేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్‌లు తీవ్రంగా టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. నాగర్‌కర్నూల్‌లో మాత్రం బిజెపి నుండి గతంలో పోటీచేసిన బంగారు శృతి తిరిగి పోటీ చేసేందుకు ఉత్సహం చూపిస్తున్నారు. బిఆర్‌యస్ పార్టీ తరపున సిట్టింగ్ యంపి పి. రాములు మరో సారి పోటీ చేస్తేరా... లేక తన కుమారుడు భరత్‌ను రంగంలోకి దింపుతారా అనే విషయం తెలియాల్సి ఉంది. ఇక మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానం నుండి బిఆర్‌యస్‌కు అభ్యర్థులు కరువైయ్యారు అని ప్రచారం జరుగుతుంది. మాజీ ఎమ్మెల్యేలు డా॥ లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి పేర్లు వినిపించిన వారు సుముఖత తెలుపకపోవడంతో సిట్టింగ్ ఎంపి శ్రీనివాస్ రెడ్డికే మరోసారి అవకాశం దక్కుతుందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఒకవేళ మన్నె శ్రీనివాస్ రెడ్డికి లేని పక్షంలో నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డికి రంగంలోకి దింపుతారా అనే విషయం ఆసక్తికరంగా మారింది. మరో ప్రక్క మహబూబ్‌నగర్‌లో పట్టుకోసం తిప్పలు పడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నేను కూడా ఎంపిగా పోటీచేస్తాను అని తన అనుచరుల వద్ద చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా నాయకుల సవాళ్ళు, ప్రతిసవాళ్ళు మాటల తూటాల మధ్య రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వెడేక్కింది.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

- తన సొంత డబ్బులతో బోరు పనులు ప్రారంభం
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో 6వ వార్డు కు చెందిన ప్రజలు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా విషయాన్నీ గ్రామ సర్పంచ్ కు అనేక మార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని, చివరకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి కి తెలియజేశారు, వెంటనే స్పందించిన ఆశాదీప్ రెడ్డి నీట సమస్యలను తీర్చేందుకు కొబ్బరికాయ కొట్టి తన సొంత డబ్బులతో బోరు పనులు ప్రారంభించారు, ప్రజల సమస్యలు పట్టించుకోని గ్రామ సర్పంచు పట్ల గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తూ మండిపడ్డారు, ఇలాంటి పదవులు లేకున్నా ప్రజ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఆశాదీప్ రెడ్డిని అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు, అనంతరం ఆశాదిప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసానిచ్చారు, ప్రజా సమస్యల పరిష్కారం కోసమే రాజకీయాల్లోకి వచ్చానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు, రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అశోక్, హరీష్, సుభాష్, ఆంజనేయులు, సందీప్, రామస్వామి, రాములు, బాలకిష్టయ్య, నందు యాదవ్, మహేష్, లచ్చయ్య తదితరులు ఉన్నారు.

## ఢిల్లీలో డాక్టర్ మల్లు రవి ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, మండల నాయకులు



**జడ్చర్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన డాక్టర్ మల్లు రవి ప్రమాణస్వీకార కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు హాజరై ఘనంగా సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ మల్లు రవి గారు పొందిన పదవి ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పనిచేసిన కష్టఫలితమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగ్లా రవీ మల్లేష్ యాదవ్ ఖాజా మైనోద్దీన్ గోపాల్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :**వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండల పరిధిలోని పొలికెపాడు గ్రామానికి చెందిన జెన్‌కో రిటైర్డ్ ఎస్ఈ మంద తిరుపతి రెడ్డి పోలికేపాడు గ్రామ పరిధిలోని జింకలబీడు తాండ దగ్గర తిరుమలయ్య గుట్ట పై శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి తాండ ప్రజలు అడిగిన వెంటనే తన స్వంతంగా రూ.50వేలు విరాళము అందజేశారు. భవిష్యత్ లో నా వంతు సహాయం అందిస్తామని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో పోలికెపాడు గ్రామ సర్పంచ్ రజినీ రాజు, సూర్య నాయక్, తాండ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లురవిని సన్మానించిన
### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఢిల్లీలో అధికార ప్రతినిధిగా ఆదివారం బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మల్లురవిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మల్లురవి విశేషంగా కృషి చేశారని, తెలంగాణ ప్రభుత్వానికి మల్లురవి సేవలు ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం తనకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కోరారు.

## గురుకుల టాలెంట్ టెస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**- స్వేరోస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు టి. మంజుల రమేష్ స్వేరో**



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** స్వేరోస్ నెట్వర్క్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో %ు+ -జజు% గురుకుల మాదిరి (టాలెంట్ టెస్ట్ )పరీక్షకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని స్వేరోస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు టి. మంజుల రమేష్ స్వేరో ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం 4వ తరగతి చదువుతూ 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష కోసం ఆన్లైన్ అప్లై చేసిన విద్యార్థులు ఈ ప్రాక్టీస్ ఎగ్జామ్స్ లో పాల్గొనాలని, గోపాల్‌పేట మండల పరిధిలోని ఏదుల గ్రామంలోని హై స్కూల్‌లో ఫిబ్రవరి 4వ తేదీ ఉదయం 9 గంటలకు మాదిరి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన కోరారు. మాదిరి పరీక్ష కు ఈనెల 21వ తేదీ నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9885858576 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

### ధన్వాడ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పటేల్ నర్సిములు రాజీనామా



**ధన్వాడ మేజర్ న్యూస్:** ధన్వాడ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పటేల్ నరసింహులు ఆదివారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా టిఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కూడా సరియైన గుర్తింపు లేనందువల్ల పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## విలేఖరి ఎల్లప్పకు ఆర్థిక సహాయం అందజేత



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర మండలంలో గుంతకండ్ల రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకొని ఆదివారం ఆమె దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించి, వారి కుమారుడైన మండల విలేకరి ఎల్లప్పకు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన దేవరకద్ర ఎరుకలి సంఘం పెద్దలు ఎరుకలి బొజ్జన్న.

## అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయీ బ్రెయిలీ

**- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**





**గద్వాల మేజర్ న్యూస్:** అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయీ బ్రెయిలీ అని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కొనియాడారు. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని బాల భవన్ లో డాక్టర్ లూయీ బ్రెయిలీ 215 వ జయంతి పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే హాజరయ్యారు. డాక్టర్ లూయీ బ్రెయిలీ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే గారికి ఆర్గనైజేషన్ ప్రోగ్రాం సభ్యుడు ప్రధాన కార్యదర్శి అశోక్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా డాక్టర్ లూయీ బ్రెయిలీ జయంతి సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి సమాజంలో చిన్నచిన్న సమస్యలను తలకిమించిన భారంగా భావిస్తూ వాటిని ఎదుర్కోలేక తనువు చాలిస్తున్న ఎంతో మంది యువతకు అంధుల జీవితాలు ఆదర్శప్రాయమన్నారు. రెండు కళ్ళు కనిపించకపోయినా ఆరు చుక్కల లిపితో అక్షరాలను ఆయుధంగా చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు. అంధులకు జీవితాన్ని ఇచ్చిన లూయీ బ్రెయిలీ జయంతి వేడుకల్లో పాల్గొనడం అదృష్టం భావిస్తున్నట్లు తెలిపారు. అంధుల పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అలాగే మీ వ్యక్తిగత సమస్యలు ఏమైనా ఉన్నా నిరంతరం నా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ , కౌన్సిలర్స్ నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, నరహరి గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్ గౌడ్, లక్ష్మీ కాంత్ రెడ్డి, కురుమన్న, ఎస్వీఆర్ రాజు , ఉప్పల రంజిత్, నవీన్ అంధుల పాఠశాల ప్రిన్సిపల్ రంగన్న, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవం ఉన్నందుకే ముఖం చాటేశారు



**దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్**

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చంద్ రెడ్డి డీకే అరుణ పై చేసిన ఆరోపణలలో వాస్తవం ఉన్నందుకే ముఖం చాటేశారని దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ తెలిపారు.ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2019 లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు మాజీ మంత్రి డికె అరుణ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో 15 కోట్ల రూపాయలు ఇస్తేనే పోటీ చేస్తానని డిమాండ్ చేసిందని సిడబ్ల్యుసి ప్రత్యేక అహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి చేసిన ఆరోపణల నేపథ్యంలో ఏదైనా రామాలయంలో బహిరంగ ప్రమాణానికి సిద్ధమని ఇరువురి మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు జరిగాయి. ఈ మేరకు ఆదివారం చల్లా వంశీచంద్ రెడ్డి చెప్పిన సమయం కంటే ముందుగానే కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పట్టణంలోని రామాలయ దేవస్థానానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డికె అరుణ కోసం ఎదురుచూసిన రాకపోవడంపై అనుమానం వ్యక్తం చేశారు.ధర్మానికి, నీతికి, నిజాయితీకి నిలువెత్తు రూపం శ్రీరాముడని, అలాంటి ఈ పుణ్యక్షేత్రం వేదికగా సవాల్ ను స్వీకరించకుండా పారిపోయారని ఇలాంటి నేతలు నీతులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు.ఆధారలతో కూడిన ఆరోపణలు చేస్తే బాగుంటుందని ఆయన తెలిపారు.అసత్య ప్రచారాలను మానుకోవాలని లేనిపక్షంలో ప్రజా క్షేత్రంలో భంగపాటు తప్పదన్నారు.కాంగ్రెస్ పార్టీ నేతలపై మరో మారు అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోమని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శి ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి సహకార సమాఖ్యలోనీ పాతుకుపోయిన రిటైర్డ్ ఉద్యోగులను తొలగించాలి



**నాగర్ కర్నూల్ ,మేజర్ న్యూస్,:** అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మేరకు వివిధ ప్రభుత్వ శాఖలలో తిష్ట వేసిన రిటైర్డ్ ఉద్యోగులను తొలిగించేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన క్రమంలో ప్రభుత్వం కమ్యూనిటీ బ్యాంకుగా గుర్తించి, ప్రతిష్టాత్మకంగా భావించి 5400 కోట్ల అవుట్ స్టాండింగ్ కలిగిన స్త్రీనిధి సంస్థలో గత 12 సంవత్సరాల నుండి పాతుకుపోయిన 9 మంది అగ్రవర్ణ రిటైర్డ్ ఉద్యోగులను తొలిగించి వారి స్థానంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి ఐ.ఏ.ఎస్ మరియు బాధ్యతగల ప్రభుత్వ అధికారులను నియమించి సంస్థ యొక్క మనుగడకు సహకరించుటకు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ రాజ్యసభ సభ్యులు , జాతీయ బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ ను స్త్రీ నిధి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు విజ్ఞప్తి చేసారు. రిటైర్డ్ ఉద్యోగులు తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలు, ఆటవిక చర్యలతో మానవ హక్కుల ఉల్ల%శీ%ఘనలతో జి.పి.యస్ ట్రాకింగ్తో అటెండెన్స్ క్యాప్చర్, ఉద్యోగ భద్రత లేకపోవడం, కెరీర్ అడ్వాన్స్మెంట్ లేకపోవడం మరియు కనీస వేతనాలు అమలు పరచని కారణంగా సంస్థలో సిబ్బంది ఒక్కొక్కరుగా 300 పైగా సిబ్బంది సంస్థను వదిలి వెళ్ళిపోయారనీ, సంస్థ ప్రగతి కూడా కుంటుబడి పోతున్నదని, ఉన్న సిబ్బంది పై అధిక భారం మోపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తు, సిబ్బంది సమస్యల పరిష్కారంలో తోడ్పాటు అందించాలని లక్ష్మణ్ ను కోరగా వారు సానుకూలంగా స్పందించారని అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగపూర్ రాములు తెలిపారు.

## రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం చేయాలి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బహుజనులు రాజకీయ పోరాటానికి సిద్దం కావాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం సాతర్లలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బహుజన మహనీయుల విగ్రహాలతో పాటు, బహుజనవాదం బలమైన శక్తిగా మారి,రాజకీయ ఉద్యమంగా మారితేనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని అన్నారు. రాజ్యాధికారంతోనే బహుజనులు తలరాతలు మారతాయన్న ఆయన ఆ దిశగా రాజకీయంగా పోరాటాన్ని ఉధృతం చేయాలన్నారు. రాజ్యాంగంలో కుల,మతాలకు అతీతంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును బీరు, బిర్యానీ,డబ్బులకు అమ్ముకోవద్దని కోరారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, అగ్రకుల పేదల అభివృద్ధి కోసం బీఎస్పీ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎం.సి కేశవరావు, నాయకులు ఎం.జి.కృష్ణ,బండి పృథ్వీరాజ్, రెహమాన్ మధు గౌడ్, తురుపాల్, రవిచంద్ర, శారద,గ్రామ సర్పంచ్ ఉండవల్లి జయచంద్ర రెడ్డి, ఎంపీటీసీ లత చంద్ర గౌడ్,ఉప సర్పంచ్ రామన్న,మాజీ సర్పంచ్ వెంకటన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ అంతరాయానికి సహకరించిన వినియోగదారులకు కృతజ్ఞతలు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్, వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రాల్లో నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరాకై చర్యలు - విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మరమ్మత్తు పనులు: అలంపూర్ సబ్ -డివిజన్ విద్యుత్ శాఖ పరిధిలోని మున్సిపాలిటీ కేంద్రాలైన అలంపూర్ మరియు వడ్డేపల్లి పట్టణ పరిధిలోనాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగింపు కొరకు ఈ నెల 27 28 తేదీల్లో అనగా శని, ఆదివారం రెండు రోజులుగా వడ్డేపల్లి మరియు అలంపూర్ మున్సిపాలిటీ కేంద్రాల పరిధిలో ఉన్న 33/11 శాంతినగర్ టౌన్ అలంపూర్ టౌన్ విద్యుత్ సబ్ -స్టేషన్ లలో మరియు 11 శాంతినగర్ టౌన్ అలంపూర్ టౌన్ ఫీడర్లలో మెయింటైనెన్స్ పనులు చేయటం జరిగింది. ఇందులో భాగంగా పై రెండు సబ్ - స్టేషన్లలోని మరమ్మత్తు పనులు, యార్డ్ క్లీనింగ్ తో పాటు 11 %ఖు% అలంపూర్ టౌన్ ఫీడర్ లోని 13 విద్యుత్ నియంత్రికలు అలాగే 11 శాంతినగర్ టౌన్ ఫీడర్లోని 25 విద్యుత్ నియంత్రికల దగ్గర మరమ్మత్తు పనులతో పాటు ముళ్లపొదలు, కంపచెట్లని పూర్తిగా తొలగించి శుభ్రం చేయడం జరిగింది. వీటితో పాటు పై ఫీడర్ల పరిధిలో లైన్లను తాకే చెట్లకొమ్మలు తొలగింపుతో పాటు లూజ్ లైన్లు ఉన్నచోట మిడిల్ పోల్స్ ఎత్తి పనులు చేయడం జరిగింది. ఇట్టి పనులు చేపట్టిన గత రెండు రోజులుగా జరిగిన విద్యుత్ అంతరాయమునకు సహకరించిన విద్యుత్ వినియోగదారులకు అందరికీ విద్యుత్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల పరిధిలోని పేరూర్ గ్రామానికి చెందిన డాక్టర్ కమలాకర్ కే.ఎల్.ఆర్. పవర్ సొల్యూషన్ వారి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో డాక్టర్ కమలాకర్, భాస్కర్ రెడ్డి, పేరూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర శ్రీ వాసవి కన్యాక పరమేశ్వరి దేవాలయంలో జరిగిన మండల కేంద్రానికి చెందిన కల్వ నరేష్ మనవరాలి డోలారోహణ కార్యక్రమానికి హాజరై, చిన్నారిని ఆశీర్వదించిన, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతకండ్ల రాజమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే



**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన మండల విలేఖరి ఎల్లప్ప తల్లి గుంతకండ్ల రాజమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకొని, ఆదివారం ఆమె దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి. ఈ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ప్రారంభోత్సవం



వడ్డేపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని జిల్లేడు దీన్ని గ్రామంలో ఆదివారం సర్పంచ్ శారద ఇమ్మనీయులు ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు వడ్డేపల్లి మాజీ జడ్పిటిసి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరికి గ్రామస్తులు శాలువా పూలమాలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా గ్రామ పంచాయతీ రిబ్బన్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో వడ్డేపల్లి వైస్ ఎంపీపీ చంద్ర గౌడు. స్వాములు. గ్రామస్తులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సన్మాన



**కార్యక్రమం వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్లో సేవాసమితి వారు ఆదివారం ముఖ్య సమావేశమయ్యారు .మున్సిపాలిటీలో ఉన్న పలు సమస్యలను చర్చించుకున్నారు .ప్లాస్టిక్ ను అసలు వాడకుండా చూడాలని నిర్ణయించుకున్నారు. మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న అందరికీ అందుబాటులో ఉంటున్న రమేష్ కు సేవాసమితి సభ్యులు శాలువాతో సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సేవాసమితి షేక్ అస్లాం షరీఫ్ .ఖలీల్ .వెంకటేష్ .దాసువరం. నాగరాజు .కాజా .హరీష్. మొబైల్ భూపాల్ .మాలిక్ భాషా. పాల్గొన్నారు.

## సేవా భావాన్ని పెంపొందించే విధంగా యువత ఆర్థిక చేయూత.

## గ్రామ అభివృద్ధికి నేను సైతం అంటూ చెన్నారెడ్డి పల్లి గ్రామానికి బడుగుల జైపాల్, బడుగుల రవి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన యువకులు బడుగుల జైపాల్ బడుగుల రవి లు తమ ఆర్థిక స్థోమతను బట్టి గ్రామ అభివృద్ధికి నేను సైతం అంటూ తన సొంత నిధులతో పలు రకాలుగా సేవలు అందించడం గ్రామ పెద్దలు ప్రశంశలు కురిపించారు.యువతలో మంచి సేవాభావం పెంపొందించే విధంగా, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నాననే గొప్ప మనసు చాటుకున్నారు అని యువత ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన ఘనత యువతకే దక్కుతుందని మిగతా యువకులు కూడా వారిని ఆదర్శంగా తీసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.బడుగుల జైపాల్ తన సొంత నిధులతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బూట్లు టీ షర్ట్ లు వితరణ చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రైవేటు విద్యార్థుల వలే ఉన్నారని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి తండ్రుల కళ్ళలో ఆనందం వ్యక్తం చేశారు.విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని నింపింది అని వారు చెప్తున్నారు.మరో యువకుడు బడుగుల రవి పాఠశాల విద్యార్థులకు నీటి వసతి సౌకర్యాలు లేవు అని తన సొంత నిధులతో బోరు డ్రిల్లింగ్ వేసి ట్యాంక్ బిగించి నీటి వసతి కల్పించారు.ఇలా యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యమే అని నిరూపించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**వనపర్తి బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థులు హనుమంతరావు, కుమారస్వామి, తైలం శంకర్ ప్రసాద్ ల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఒక వేడుకలా నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు కాలేజీ లో చదివిన విద్యార్థులు కళాశాల ఆవరణలో నిర్వహించిన సమ్మేళనానికి పెద్ద సంఖ్య లో హాజరయ్యారు. కాగా, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాలిటెక్నిక్ కాలేజీ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ డైరీని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ కళాశాల లో చదివిన వారు ప్రస్తుతం ఎంతో ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. తన స్నేహితుడు దూరిశెట్టి అనుదీప్ తండ్రి దూరిశెట్టి మనోహర్ కు ఈ కళాశాలతో ఎంతో అనుబంధం ఉందని కలెక్టర్ గుర్తు చేశారు. అదే విధంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో చదవడం వారు అదృష్టంగా భావిస్తున్నట్టు పేర్కొన్నారు. వనపర్తి పాలిటెక్నిక్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు విదేశాలలో మంచి హోదాలో స్థిరపడినట్లు తెలిపారు. ఈ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సమ్మేళ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని మా పూర్వపు రోజులు గుర్తుకొచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిసి కుల గణన అభినందనీయం



**- వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు**

**వనపర్తి టౌన్ , మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో బిసి డిక్లరేషన్ లోనే ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బీసీ కుల గణన నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం అభినందనీయమని వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు ఒక ప్రకటనలో అన్నారు . మంత్రివర్గం ద్వారా ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి బీసీ కమిషన్ ద్వారా బీసీ కుల గణన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాలని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం బీసీల ఆర్థికం కోసం ఏనాడు పట్టించుకున్న పాపాన లేదని, గత ప్రభుత్వా లు ప్రోత్సహించిన బీసీ కార్పొరేషన్ రుణాలను ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టిందని అన్నారు. బిసి కులగణన ఇప్పటికే బీహార్ రాష్ట్రాల్లో కుల గణన పూర్తి చేశారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం బీసీ కుల గణన కొనసాగుతుందని ఆయన గుర్తు చేశారు. మూడో రాష్ట్రంగా తెలంగాణలోని బిసి కులగణన చేపట్టడం సంతోషకరమని ఆయన అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అన్ని కులాల అభివృద్ధికి కుల గణన అవసరమని, వెనుకబడిన తరగతుల (బీసీ)ల గణన ద్వారా సామాజిక, రాజకీయ మార్పులు వస్తాయని అన్నారు.

## ఆధ్యాత్మిక భావన విజ్ఞానాన్ని అందించిన గొప్ప వ్యక్తి సుబ్బయ్య



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** 60 ఏండ్ల క్రితం గుడి, బడి స్థాపించి ఒక పక్క ఆధ్యాత్మిక భావన, మరోపక్క విజ్ఞానాన్ని అందించి సమాజాన్ని సవ స్కరించిన గొప్ప సంఘ సంస్కర్త సుబ్బయ్య అనిత నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని పాలెంలోని ప్రభుత్వ ఎస్వీ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆదివారం పాలెం విద్యా సంస్థల వజ్రోత్సవాలను పూర్వ విద్యార్థులు నిర్వహించారు. ముఖ్య అతిదిగా పాల్గొన్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యాదానం చేసి వేలాది కుంటుబాల్లో వెలుగులు నింపిన సుబ్బయ గారు. మహనీయుడని కొనియాడారు విద్యాతో పాటు ఈప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాల కల్పన పరిశ్రమల స్థాపన, వ్యవసాయ పరిశోధన వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన సబ్బుయ్యను ఆదర్శంగా తీసుకొని నియోజకవర్గ అభివృద్ధి పాటుపడుతానని అన్నారు. సమ్మేళనం ఆధ్యరం సుబ్బయ్య నామస్మరణతో పలికించింది. తోటలో పూసిన రంగు రంగుల పూవ్వుల్లా తోటపల్లి సుబ్రమణ్యం శర్మ స్థాపించిన విద్యా సంస్థల్లో విద్యాబ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు సక్రోత్సవాలకు వేలాది తరలి రావడంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నాభూతో నా భవిష్యత్ అనే విధంగా ఆర్భాటంగా సాగింది. 1963 నుంచి 2023 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు దశాబ్దాల తర్వాత కలుసుకోని అనంద బాష్పాలతో ఆధ్వరం ఆనందదాయకుగా సాగింది ఆనాటి గురువులు మాట్లాడుతూ నాటి స్మృతులను, విద్యార్థులుగా చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేస ఉన్నారు. పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఒక పూట తినడానికి కూడా లేని నిరుపేద కుటుంబాల్లో పట్టి సుబ్బయ్య స్థాపించిన పాఠశాల, కళాశాల్లో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగామని, జీవించి ఉన్నంత వరకు సుబ్బయ్య గారే నిజమైన దేవుడని ఆయన సేవలను కా నియోదారు అలాగే సుబ్బయ్య స్థాపించిన విద్యా సంస్థల పూర్వ వైభవానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. వ క్రోత్సవాల నిర్వహణకు అహర్నిషలు కృషి చేసిన పూర్వ విద్యార్థల సంఘం అధ్యక్షుడు బుద్రయ్య కార్యదర్శి మోహన్ బాబు, చీప్ వలంటీర్లు ఎం. సి శ్రీనివాస్ గౌడ అనుపటి లక్ష్మీకాంత్ డార్టర్ అనుపటి మల్లికార్జున్ కాశిరెడ్డి గోపాల్ రెడ్డి, మస్నరి శివుడు, గోపాల స్వామి, శ్రీనివాస్ రెడ్డిలను పూర్వ విద్యార్థులంతా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నెడనూరి దిలీపాచారి, రుక్మారెడ్డి కాశమోని వెంకటయ్య, నారదాను మహేష్, దేగ శేఖర్. లక్ష్మయ్య, వృద్వీరాజు రామకృష్ణ, కిషోర్, బంగారయ్య తదితరులు ఉన్నారు.

## వేముల గ్రామంలో గుండెపోటుతో యువకుడు మృతి



**మూసాపేట మండలం :** మూసాపేట మండల పరిధిలోని వేముల గ్రామానికి చెందిన రాజేష్ రెడ్డి(23) గుండెపోటుతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే వేముల గ్రామానికి చెందిన వుంద్యాల శ్రీనివాస్ రెడ్డి అంజమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు రాజేష్ రెడ్డి బీటెక్ మెకానికల్ పూర్తిచేసి హైదరాబాద్ లోని ప్రైవేట్ సంస్థలో ఉద్యోగస్తుడిగా పని చేస్తున్నాడు. శనివారం రాత్రి స్నేహితుడితో కలిసి తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం వెళ్లగ మెట్ల నడకన నడుచుకుంటూ వెళుతుండగా మార్గ మధ్యలో ఆయాసం వచ్చి కుప్పకూలిపోయాడని వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు చెప్పడంతో వేముల గ్రామంలోని తల్లిదండ్రులకు తెలియజేయగా కొడుకు మరణ వార్త విని వెంటనే తండ్రి శ్రీనివాస్ రెడ్డికి పక్షవాతం వచ్చి కాలు చేయి పడిపోయాయి. తండ్రిని వెంటనే మహబూబ్నగర్ జిల్లాలోని హాస్పిటల్ లో చేర్పించారు. కొడుకు మృతితో తండ్రికి జరిగిన పరిస్థితిని చూసి వేముల గ్రామంలో విషాద ఛాయాలు అలుముకున్నాయి. చేతికి అందిన కొడుకు మృతిపై కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

### మూసపేట మండలం నూతన కాంగ్రెస్ బూత్ యూత్ అధ్యక్షుల ఎన్నిక



**మూసాపేట మండలం మేజర్ న్యూస్ :** మూసాపేట మండలం తిమ్మాపూర్, మరియు సంకల్ మద్ది గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర్ గారు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సూది రెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బూత్ యూత్ కమిటీలు ఏర్పటు చెయ్యడం జరిగింది. 79వ బూత్ యూత్ ప్రెసిడెంట్ హరి శంకర్ గౌడ్, 83వ బూత్ యూత్ ప్రెసిడెంట్ సిద్దేశ్వర్ ముదిరాజ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్, రత్నయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు బూత్ కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### యం.యల్.ఏ వాకిటి శ్రీహరిని కలిసిన యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్ :** మఖ్తల్ యస్.ఐ గా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన భాగ్యలక్ష్మి రెడ్డి... ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్కను అందించారు. అనంతరం మఖ్తల్ పరిధిలో శాంతి భద్రతలు, బందోబస్తు విషయంలో ఎలాంటి సమస్యలు లేకుండా, అందరినీ కలుపుకొని పోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి... యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డికి సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లక్ష్మారెడ్డి, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వత్తుగుండ్ల తండా అమ్మయికి స్టాఫ్ నర్స్ ఉద్యోగం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామానికి చెందిన లక్ష్మణ్ నాయక్ డీలర్ మొదటి కూతురు ప్రభుత్వ టీచర్, కుమారుడు సందీప్ ఎస్బిఐ బ్యాంకు పిల్లు ఆఫీసర్ నేడు స్టాఫ్ నర్స్ ఫలితాల్లో రెండవ కూతురు సాయిత్రికి స్టాఫ్ నర్స్ ఉద్యోగం రావడం జరిగింది ఆ కుటుంబం లో మొత్తం ప్రభుత్వ ఉద్యోగాలు రావడం వత్తుగుండ్ల తండ కు రావడం ఎంతో అదృష్టంగా చేపుకోవచు గ్రామ తండ యువకులు అభినందలు తెలిపారు.

## ఢిల్లీలో మల్లు రవి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు...



**బాలానగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సలహాదారుడు తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధిగా డాక్టర్ మల్లురవి పదవి బాధ్యతలు చేపట్టిన స్వీకార మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఢిల్లీలోనీ తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో బాలానగర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి గుట్ట శంకర్ నాయక్, దత్తాత్రేయ, తిరుపతి, బుజ్జా నాయక్, వెంకట్ రెడ్డి, హరి సింగ్ నాయక్, సరేందర్ రెడ్డి, సందీశ్వర్, మరియు బాలానగర్ మండలానికి చెందిన ముఖ్య నాయకులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవిని పూల బొకే శాలువాతో సన్మానించారు.

## ఆలయ కమిటీ నూతన చైర్మన్ రవీందర్ రెడ్డి



మిడ్జిల్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెలుగొమ్ముల గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గా రవీందర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆలయంలో గ్రామ పెద్దల సమక్షంలో కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వైస్ చైర్మన్ గా గౌరమ్మ కమిటీ సభ్యులుగా దేవేందర్ మాసయ్య సాయిలు వెంకటయ్య తదితరులను ఎన్నుకున్నారు నూతన కమిటీ సభ్యులను సర్పంచి తోపాటు గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో సర్పంచ్ అంజమ్మ మాజీ ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతి రెడ్డి నాయకులు శ్రీధర్ రెడ్డి బాబా సత్యనారాయణ శ్రీనివాసులు వీరోజి నాగేందర్ బాల్ రెడ్డి వెంకటయ్య తదితరులున్నారు

## దళిత జడ్పిటిసి ఎంపీపీ నీ అవమానించిన ఎమ్మెల్సీ ఎమ్మెల్యే

- మంత్రి ప్రారంభించిన భవనాన్ని అనధికారికంగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ప్రారంభించడం ఆంతర్యం ఏంటి
- ప్రోటోకాల్ పాటించని ఎమ్మెల్సీ ఎమ్మెల్యే
- కలెక్టర్కు ఫిర్యాదు చేస్తాం
- విలేకరుల సమావేశంలో మహిళ జడ్పిటిసి ఎంపీపీల ఆవేదన



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** చట్టసభలలో రాజ్యాంగం ప్రకారం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామని చట్టాలను అమలు చేస్తున్న రాజకీయ నాయకులు మహిళల పట్ల మహిళలకు రిజర్వేషన్ కల్పించిన రిజర్వేషన్లను ఎంత మాత్రం మహిళా మణులకు ఆ చట్ట రిజర్వేషన్లలో ప్రత్యక్షంగా ఓటర్ల ద్వారా మహిళలు ఎన్నిక కాబడి ప్రజలకు సేవ చేయాలని ఆలోచనతో మహిళలు ముందుకు రావడం జరిగింది. రాజ్యాంగం ప్రకారం మహిళలకు కల్పించిన రిజర్వేషన్లను తూచా తప్పకుండా ప్రత్యక్షంగా ఎన్నికైన మహిళలను గౌరవించాలని ఆయా ప్రభుత్వాలు ఆదేశాలు జారీచేసిన అట్టి ఆదేశాలను అమలు చేయడం లేదని ఆదివారం రోజు అల్లంపూర్ లోని తెలంగాణ హరిత టూరిజం లో అల్లంపూర్ నియోజకవర్గం లోని జడ్పీటీసీలు ఎంపీపీలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉండవెల్లి మండలం జడ్పిటిసి రాములమ్మ ఎంపీపీ బిసమలు మాట్లాడుతూ అల్లంపూర్ నియోజకవర్గం లో ప్రజల చేత ఎన్నికైన మహిళలకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆయా మండలాలలో మహిళ ఎంపీపీ జడ్పిటిసి లకు ఆయా ప్రారంభోత్సవాలలో ఎలాంటి ప్రోటోకాల్ పాటించకుండా తమకు ఇష్టం వచ్చినట్లు రాత్రి సమయాల్లో ప్రారంభోత్సవాలు చేయడం ఎంతవరకు సబబు అని వారిని జడ్పిటిసి ఎంపీపీలు ప్రశ్నించారు. శనివారం రోజు అల్లంపూర్ నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవాలను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేశారని మంత్రి చేత ప్రారంభోత్సవాలు చేయించిన వాటిని అదే రోజు రాత్రి సమయంలో ఎమ్మెల్సీ ఎమ్మెల్యే దొంగచాటున ఎందుకు ప్రారంభోత్సవాలు చేయవలసి ఉన్నదని జెడ్పిటిసి ఎంపీపీలు వారిపై మండిపడ్డారు. ఉండవెల్లి మండలంలోని కలుగొట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగిందని మళ్లీ రాత్రి ఆ భవనాన్ని ఎమ్మెల్సీ ఎమ్మెల్యే ఇద్దరు ప్రోటోకాల్ పాటించకుండా అదే గ్రామానికి చెందిన దళిత జడ్పిటిసి రాములమ్మ ను ఎంపీపీ బీసమ్మను పిలవకుండా ఎమ్మెల్సీ ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేసి ఇద్దరు దళిత మహిళలను అవమానపరిచారని అన్నారు. అలాగే అల్లంపూర్ మండలంలోని బుక్కాపురం గ్రామంలో రైతు వేదిక భవనం ర్యాలంపాడు జిల్లాలపాడు గ్రామాలలో గ్రామపంచాయతీ భవనాలను ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే విజయుడు ప్రారంభోత్సవం చేశారని అట్టి ప్రారంభోత్సవానికి కూడా అలంపూర్ మండలానికి చెందిన జడ్పిటిసి శంషాద్ బేగం ఎంపీపీ బేగం లను పిలవకుండా ఈ మండలానికి చెందిన ఇద్దరి మహిళలను అవమానపరిచారని అన్నారు. నియోజకవర్గంలోని ఆయా మండలాలలో కొనసాగుతున్న దళిత జడ్పిటిసిలు దళిత ఎంపీపీ లను ఏ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పిలవకుండా ప్రోటోకాల్ పాటించకుండా అవమాన పరుస్తున్న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అల్లంపూర్ ఎమ్మెల్యే విజయ్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. ఇలాగే నియోజకవర్గంలో దళిత మహిళ జడ్పిటిసిలు దళిత ఎంపీపీ లను ఇతర కులాల జడ్పిటిసి ఎంపీపీ లను ఎమ్మెల్సీ ఎమ్మెల్యే అవమాన పరుస్తూ పోతుంటే సహించేది లేదని ఇకమీదట ప్రోటోకాల్ పాటించకుండా అవమానపరిస్తే ఎక్కడ ప్రారంభోత్సవాలు చేయడానికి వస్తే అక్కడికి వచ్చి మహిళల చేత అడ్డుకుంటామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఇద్దరు ఇంకా టీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉందని అనుకుంటున్నారని వారు ఇద్దరూ భ్రమ్మ పడుతున్నారని తెలిపారు. మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసిన వాటిని మళ్లీ ప్రారంభోత్సవాలు చేయడం నాయకులకు తగదని ఇకనైనా ఇద్దరు నాయకులు నియోజకవర్గంలో జరిగే ప్రారంభోత్సవాలకు అందరూ కలిసికట్టుగా ముందుకు పోయేలా ప్రారంభోత్సవాలు చేయాలని లేని పక్షంలో ప్రారంభోత్సవాలని అడ్డుకోవడం జరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి జెడ్పిటిసి కాసేపు రాజు ఎర్రవల్లి సర్పంచి రవి లక్ష్మి కాంతారావు రాజోలి జడ్పిటిసి అల్లంపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అద్దాకుల రాము ఉండవెల్లి మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ తేజ మహేష్ గౌడ్ రవి ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి సమక్షంలో పార్టీలో చేరిన తెలంగాణ ఉద్యమ నాయకుడు

- గుముడాల శ్రీనివాస్ గౌడ్






**కొకుంట్ల మేజర్ న్యూస్:** కొకుంట్ల మండల భారతీయ జనతా పార్టీ కన్వీనర్ గొల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో కొకుంట్ల మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు గుమ్ముడాల శ్రీనివాస్ గౌడ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ గారి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గుమ్ముడాల శ్రీనివాస్ గౌడ్ నీ భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించి, పార్టీ కండువా కప్పి, పార్టీ లో ఆహ్వానించడం జరిగింది. అనంతరం భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడు వి.శ్రీనివాస్ రెడ్డి ని జిల్లా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాల్వతో సన్మానించిన కొకుంట్ల తెలంగాణ ఉద్యమ నాయకుడు గుమ్ముడాల శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూచుకుల్లా రవీందర్ రెడ్డి, భూత్పూర్ మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి, రవీందర్ గౌడ్, కృష్ణ వర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సన్మానాలు విధి నిర్వహణలో మరింత బాధ్యతను పెంచుతాయి

- జిల్లా బాలికల అభివృద్ధి అధికారిని సుబ్బలక్ష్మి



వనపర్తి టౌన్ , మేజర్ న్యూస్ : సన్మానాలు విధి నిర్వహణలో మరింత బాధ్యతలు పెంచుతాయని అన్నారు. జిల్లా బాలికల అభివృద్ధి అధికారిని సుబ్బలక్ష్మి, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి వినోద్ లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ పక్షాన సన్మానించారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మోహన్ బుచ్చన్నలు మాట్లాడుతూ... ఈ నెల 26న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవలందించిన వీరిని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో అభినందించడం జరిగిందని వారు తెలిపారు. తమ సేవలు చేసిన వారిని సన్మానించుకోవడం అభినందనీయమని మరింత మెరుగైన సేవలందించి మరెన్నో అవార్డులను సన్మానాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ కాలనీ అసోసియేషన్ పక్షాన సన్మానించడం అభినందనీయం అని, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం విష్ణువర్ధన్ రావు , కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, జి శేఖర్ గౌడ్, సాయి , ప్రవీణ్, నరేష్ , శ్రీనివాస్, భాను ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# హన్మాపూర్‌లో బోనమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

- పెద్ద ఎత్తున పూజలో పాల్గొన్న గ్రామస్తులు, పలువురు నేతలు
- ముందుకు వచ్చిన విగ్రహ దాత లొంక నర్సింహులు



అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న నేతలు.

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 28): తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలంలోని హన్మాపూర్ గ్రామంలో ఆదివారం నాడు బోనమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహ దాత ఐన లొంక నర్సింహులు ఆయన సతీమణి ఐన స్థానిక ఎంపీటీసీ లొంక నీలు ఆధ్వర్యంలో ప్రతిష్టాపన కార్యక్రమం పూజారుల చేత ఘనంగా నిర్వహించారు. ప్రతిష్టాపన ముందు రోజు అమ్మవారి విగ్రహాన్ని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి గ్రామస్థులు పూజలు చేసుకున్నారు.



అనంతరం విగ్రహ ప్రతిష్టాపన రోజు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమం నిర్వహించారు. పలువురు పూజారులు పాల్గొని హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సీనియర్ నేతలైన హన్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాంచందర్, కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజకవర్గం ఏ బ్లాక్ ప్రెసిడెంట్ లొంక నర్సింహులు, ఎంపీటీసీ నీలు,వివిధ పార్టీలకు చెందిన నేతలైన లొంక రాములు, లొంక వెంకటేష్, పంజుగుల శ్రీనివాస్, లొంక లాలప్ప, లొంక రమేష్, బక్కని విజయ్, లొంక బాలు తోపాటు పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధారసింగ్‌ను లొంక నర్సింహులు,తదితరులు ఘనంగా సన్మానించారు.

# జుంటుపల్లి శ్రీ రామలింగేశ్వర (బ్రహ్మసూత్ర శివలింగం) స్వామి దేవాలయంలో శివదీక్ష ధారణ ప్రారంభం

### దేవాలయం చైర్మన్ హన్మంత్ రావు



యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 28): మండల పరిధిలో జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం గుట్ట కింద నీటి కోనాల మధ్యలో స్వయంభుగా వెలసిన శ్రీ రామలింగేశ్వర ( బ్రహ్మసూత్ర శివలింగం)స్వామి దేవాలయం ఆలయప్రాంగణంలో ఆదివారం శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శివదీక్ష ధారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన అలయ చైర్మన్ హన్మంత్ రావు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు జంగం రాజు స్వామి శివదీక్ష మాలధారణ చేయించారు. పురాణాలు శివదీక్షను ప్రస్తావించాయని తెలిపారు. జగజ్జనని శివదీక్షను ఆచరించినట్లుగా చెప్పబడుతోందన్నారు. పాండవ మధ్యముడైన అర్జునుడు కూడా శివదీక్షను ఆచరించాడని మహాభారతంలో చెప్పబడిందన్నారు. ఆంగ్లశకం 660లో బాదామి చాళుక్యుడైన మొదటి విక్రమాదిత్యుడు శివదీక్షను మండలదీక్షగా స్వీకరించినట్లు శాసనాలు చెబుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో గురు స్వామి చెన్నప్ప స్వామి ఆధ్వర్యంలో మహిపాల్, అంజి, మహేష్, అనిల్, శివప్రసాద్, ప్రకాష్, ప్రవీణ్ ,నర్సిములు, రమేష్, సురేష్ శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## గట్టు మైసమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 28):ఘట్‌కేసర్ గట్టు మైసమ్మ జాతరకు భక్తులు పోటెత్తారు. వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కు లు తీర్చుకున్నారు. శనివారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన జాతర క్రతువు ఆదివారం రాత్రి పొద్దుపోయేదాక కొనసాగింది. ఆదివారం తెల్లవారు జాము నుంచే భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించు కోవడం ప్రారంభించారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి భక్తులు అమ్మవారికి బోనాలు తీసుకువచ్చి సమర్పించడం ప్రారంభించారు. గట్టుమైసమ్మ ఆలయం ఈఓ భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ, మున్సిపాలిటీ అధికారుల, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఆయా కుల సంఘాల పెద్దలు జాతర క్రతువును పూర్తిచేశారు. జాతర సందర్భంగా బైపాసరోడ్డు దాటే సమయంలో ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్, స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యగా పోలీసు కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి అదనపు బలగాలతో పెద్దఎత్తున పోలీసు గస్తీ నిర్వహించారు. అమ్మవారిని మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, హుజురాబాద్ మాజీ శాసనసభ్యులు ఈటల రాజేందర్, టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## పూర్తి అంకితభావంతో నాణ్యమైన విద్యకు ఏయూ కృషి : ఏయూ సీఈవో నీలిమ




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 28):నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తూ పూర్తి అంకిత భావంతో భావితరాల భవిష్యత్తుకు మంచి పునాది వేస్తున్న విద్యాసంస్థగా అనురాగ్ విశ్వవిద్యాలయం కీర్తి ప్రతిష్టలు పొందిందని విశ్వవిద్యాలయం సీఈవో సూర్యదేవర నీలిమ పేర్కొన్నారు. యూనివర్సిటీ క్యాంపస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకమైన ర్యాంకింగ్లను సాధించి తన ఇంజనీరింగ్, ఫార్మసీ రంగాలలో దేశంలోనే అత్యుత్తమ విద్యా సంస్థగా నిలిచిందన్నారు. విద్యార్థులకు 100% అత్యాధునిక బోధన వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. వందల మంది డాక్టర్స్ పొందిన 500 మంది అత్యుత్తమ ఫ్యాకల్టీ మార్గదర్శకత్వంలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ 2023-24 విద్యా సంవత్సరంలోనే మోస్ట్ సక్సెస్ఫుల్ అకాడమీగా అనురాగ్ యూనివర్సిటీ నిలిచిందన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు ఇప్పటివరకు 38 లక్షల ప్యాకేజీ తో సాఫ్ట్వేర్ జాబ్స్ పొందారాని తెలిపారు. ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులకు 20వేల ర్యాంకుల వరకు పొందిన విద్యార్థులకు 50% ట్యూషన్ ఫీజు మినహాయింపు ఇవ్వడం జరుగుతుందని, మెరిట్ స్కాలర్షిప్ ను అనురాగ్ యాజమాన్యం అందిస్తుందని తెలిపారు. రిజిస్టర్ బాలాజీ ఉట్ల, డిన్ ప్రొఫెసర్ విజయ్ కుమార్, డైరెక్టర్ డాక్టర్ మహిపతి శ్రీనివాసరావు, విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

దోమ, మేజర్ న్యూస్ (జనవరి 28): దోమ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో నూతన అంబేద్కర్ భవనాన్ని ప్రారంభించి అనంతరం సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన నూతన డ్వాక్రా భవనం ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యమ్మ నరసింహులు, ఎంపీటీసీ అనసూయ నర్సింలు ,గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్య గౌడ్, శేఖర్, శేషారెడ్డి, శివకుమార్, రాములు, మాధవులు, నరసింహ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్ గౌడ్ కోరిక మేరకు అన్ని రంగాల్లో ఐనపూర్ గ్రామం అభివృద్ధి



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 28): దోమ మండల పరిధిలోని ఐనాపూరు గ్రామానికి పరిగి ఎమ్మెల్యే టీ.రామ్‌మోహన్‌రెడ్డి వరాల జల్లు కురిపించాడు. అన్నీ రంగాలలో ఐనాపూర్ గ్రామం అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చాడు. ఎమ్మెల్యే ఐనా నేల రోజులకే ఎమ్మెల్యే ద్వారా అయినపూర్ గ్రామ అభివృద్ధి పనుల గురించి ప్రకటన చెప్పిన ఆశన్న గౌడ్,భాస్కర్ గౌడ్ కోరిక మేరకు ఐనపూర్ గ్రామ అభివృద్ధికి 10,00,000 లక్షల రూపాయలు నిధుల మంజూరి చేసిన ఘనత ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు.అదేవిదంగా ఆశన్న గౌడ్, భాస్కర్ గౌడ్ కోరిక మేరకు చెరువు కాల్వ మంజురి చెపిస్తా అని, సబిస్టేషన్, పశువుల ఆసుపత్రి, ఇందిరమ్మ ఇండ్లు మంజురి చెపిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, రవి గౌడ్, మేకల బాబయ్య, జనార్దన్ గౌడ్, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి

### పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాంమ్మోహన్ రెడ్డి



వైద్య పరీక్షలు చేసుకుంటున్న పట్టణ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎజాజ్

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 28): హెల్త్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాం మ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం పరిగి పట్టణంలోని ఆయన నివాసంలో టిఆర్ఆర్ ట్రస్ట్ ఇన్నిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అధ్వర్యంలో మేఘా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వైద్య పరంగా వివిధ రకాల నిపుణుల ద్వారా వైద్య శిభిరం ఏర్పాటు చేశామని పరీక్షలు, వైద్యం మరియు ఉచిత మందుల పంపిణీ కూడా చేస్తున్నామన్నారు. గత 15 సంవత్సరాల నుండి నిర్విరామంగా ఈ సేవలు కొనసాగుతున్నాయని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.ఈ వైద్య శిభిరం లో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారని సుమారు 520 మంది హెల్త్ క్యాంప్ లో పాల్గొన్నారని, 100 మందిని వైద్యం గురించి ఉచిత బస్సు ద్వారా పఠాన్ చేరు టిఆర్ ఆర్ ఆసుపత్రికి తీసుకువెళ్తున్నమని వైస్ చైర్మన్ డాక్టర్ టి రీతిక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ అద్దంకి దయాకర్ కు సముచిత స్థానం ఇవ్వాలి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషిచేసిన డాక్టర్ అద్దంకి దయాకర్ కు సముచిత స్థానం ఇవ్వాలని మాల మహానాడు పట్టణ అధ్యక్షులు సామ నాగరాజు అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణం సుభాష్ నగర్ కాలనీలో మాల మహానాడు పట్టణ ప్రధాన కార్యదర్శి గోరటి మురళి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాసులు హాజరయ్యారు, ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు టివి డెబిట్ లు, పలు మీటింగులలో అధికార పార్టీకి దీటుగా మాట్లాడి కొట్లాడిన నాయకుడు అద్దంకి దయాకర్ ని గుర్తు చేశారు, పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పార్టీ అడుగుజాడల్లో నడుస్తున్న అద్దంకి దయాకర్ కు పార్టీ గుర్తించి మంచి స్థానం కల్పించాలని మాల మహానాడు తరపున డిమాండ్ చేస్తున్నట్లు నాగరాజు తెలిపారు, ఈ ప్రాంత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అద్దంకి దయాకర్ ను గుర్తించాలని కోరారు, ఈ సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు గోరటి అజయ్ కుమార్, పంజుగుల గ్రామ అధ్యక్షులు జక్కుల శేఖర్, మార్చల గ్రామ అధ్యక్షులు సామ రాజు, సింగర్ విజయ్ ఉన్నారు.

## మక్తల్ నూతన యస్.గా వై.భాగ్యలక్ష్మిరెడ్డి




**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ నూతన యస్.హెచ్.ఓ,గా యస్.ఐ.వై.భాగ్యలక్ష్మి రెడ్డి, బాధ్యతలు తీసుకోవడం జరిగింది ఇతను ఇంతకుముందు మహబూబ్ నగర్ జిల్లా డి.టి.సి ట్రైనింగ్ సెంటర్ నుండి బదిలీపై మక్తల్ కు రావడం జరిగింది. ఇంతకుముందు యస్.హెచ్.ఓ గా విధులు నిర్వర్తించిన యస్.ఐ పర్వతాలు నారాయణపేట యస్.పి కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ... మక్తల్ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని, అత్యవసర సమయంలో ప్రజలు తమను సంప్రదించాలని సూచించారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని యస్.ఐ తెలిపారు.

## నేడు ఎక్లాస్ పూర్ లో ఎమ్మెల్యే పర్యటన



**నారాయణపేట మేజర్ న్యూస్ :** నారాయణపేట మండల పరిధిలోని ఎక్లస్ పూర్ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం గ్రామ పంచాయతీ భవన శంకు స్థాపన చేస్తారని జిల్లా కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ సీనియర్ నాయకులు కొనంగెరి హన్మంతు ఒక ప్రకటనలో తెలిపారు కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు నాయకులు పాగొన్ననునట్లు అయన తెలిపారు.

## స్టాఫ్ నర్సింగ్ లో ఉద్యోగం సాధించిన అక్కాచెల్లెళ్లు :





**ధన్వాడ మేజర్ న్యూస్ :** గున్ముక్ల గ్రామానికి చెందిన నీరేటి జయమ్మ కూతుర్లు అయిన నాగజ్యోతి మరియు చంద్రకళ ఇద్దరు స్టాఫ్ నర్సింగ్ కు అర్హత సాధించారు. గ్రామం నుండి ఒకేసారి ఇద్దరు ఉద్యోగం సాధించడంతో గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులను అభినందించారు. అలాగే వారి చిన్న కూతురు కూడా కానిస్టేబుల్ ఉద్యోగానికి అర్హత సాధించినప్పటికి జీవో 46 కారణంగా తనకు ఇంకా పోస్టింగ్ రావాల్సి ఉంది, వారి అబ్బాయి కూడా రెవిన్యూ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్నారు. ఇలా కుటుంబం మొత్తం గవర్నమెంట్ జాబ్ లు సాధించడంతో వారి తల్లి ఆనందం వ్యక్తం చేశారు, అలాగే వారి కుటుంబాన్ని గ్రామస్తులు ప్రశంశించారు.

## పాలమూరు విభాగ్ స్థాయి ఖేల్ కూద్ ఆటల పోటీల్లో విశేష ప్రతిభ కనబర్చిన శిశుమందిర్ విద్యార్థులు

- ఆటల వలన విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి
- విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా పని చేస్తున్న శిశుమందిరాల కృషి అభినందనీయం
- పాలమూరు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు
- బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతకుమార్




**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** శ్రీ సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ ఆధ్వర్యంలో క్నారాయణపేటలో నిర్వహించిన విభాగ్ స్థాయి ఖేల్ కూద్ ఆటలపోటీల్లో శ్రీ సరస్వతీ శిశు మందిర్ మఖ్తల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనపరిచారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న 30 శిశుమందిరాల పాఠశాల విద్యార్థులు పాల్గొన్న విభాగ్ స్థాయి ఆటలపోటీల్లో వరుసగా బాలురు బాలికల కబడ్డీలో రెండింటిలో ప్రథమ స్థానంలో వ్యక్తిగత ఆటలైన లాంగ్ జంప్ హై జంప్ రన్నింగ్ అన్ని ఆటలలో కూడా కలిపి 11 ప్రథమ స్థాయి బహుమతులను అందజేసామని ఆదివారం ఓ ప్రకతనలో తెలిపారు. బండారి శాంతకుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎంతో చురుగ్గా ఆటలలో పాల్గొన్నారని అభినందించారు. కేవలం చదువు మాత్రమే కాకుండా విద్యార్థులు ఆటల్లో కూడా రాణించాలని అప్పుడే సమగ్ర వికాసం అలవడుతుందని అన్నారు. ఆటల ద్వారా ఆనందంతో పాటు క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని సంపూర్ణ ఆరోగ్యానికి ఆటలు సహాయపడతాయని అన్నారు. విద్యారంగం అంటే కేవలం ర్యాంకుల కోసమని మార్కులు కాగితాలతో కుస్తీ పట్టడంగా మారిపోయిన నేటి విద్యా వ్యవస్థలో ఆటలను యోగా సదాచారం వంటి అంశాలను విద్యావిషయక అంశాలుగా చేర్చుకుని విద్యార్థుల సంపూర్ణ వికాసం కోసం కృషి చేస్తున్న శిశుమందిరాలను అభినందించి ఆదరించాల్సిన అవసరం సమాజానికి ఉన్నదని అన్నారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కోశాధికారి వాలీబాల్ అంతర్జాతీయ క్రీడాకారులు శ్రీ బండారి శాంతకుమార్ గారు క్రీడలలో గెలుపొందిన అందరూ విద్యార్థులకు బహుమతులు అందచేశారు. అలాగే ఆటల నిర్వహణ చేసిన వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో విద్యాపీఠం జిల్లా అధ్యక్షుడు గోపన్ బాయి బాలరాజు, కార్యదర్శి సీతారాములు, పి.ఈ.టి. రమణ, వెంకటయ్య, పాఠశాలల ఆచార్యులు తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక




**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లాలోని పట్టణ కేంద్రంలో గల కీర్తి"శేషులు" రామావత్ పంతు నాయక్ గిరిజన భవన్లో ఆదివారం జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం-మహబూబ్నగర్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. (2024-2026) రెండు సంవత్సరాల కాలంతో ఏర్పడడం జరిగింది. నూతన కమిటీ యొక్క ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్నగర్ శాసనసభ్యులు గౌరవనీయులు యేన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారని నిర్వాహకులు తెలిపారు. మహబూబ్నగర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన కమిటీకీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను మీరు మీ ఆదివాసి గిరిజన జాతికి మీ వంతుగా సహాయ సహకారాలు మరియు పే బ్యాక్ టు సొసైటీ చేయాల్సిన అవసరం చాలా ఉంది మీరు ఎలా అయితే అంచలంచెలుగా ఎదిగారు ఆ విధంగానే మీరు ఒక్కొక్కరు పదిమందికి విద్యాపరంగా సహాయం చేయాలని నేను ప్రత్యేకంగా ఈ కమిటీల్లో ఉన్న ప్రతి ఒక్కరిని సూచిస్తున్నాను అన్నారు. జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం యొక్క హక్కుల కొరకు అందరూ ఐక్యంగా ఉండి లంబాడ ఏరుకుల చెంచు ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండి మీ ఉద్యోగ పరమైన సమస్యలను సాధించుకోవాలి మహబూబ్నగర్ ఎమ్మెల్యే యేనం శ్రీనివాస్ రెడ్డి కొన్ని హామీలు ఇచ్చారని తెలిపారు. జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం సమస్యలు ఏమైనా సమస్యలు ఉంటే 24 గంటలు నా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అందుబాటులో ఉంటామన్నారు. గిరిజన భవన్ నిర్మాణం కొరకు నా ఎమ్మెల్యే నిధులనుండి 10 లక్షల రూపాయలు ఇస్తాను అని ప్రకటించడం జరిగింది అదే విధంగా రాబోయే సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సేవాలాల్ మహారాజ్ పుట్టిన పుణ్యక్షేత్రమైన సేవా ఘడ్డ్ గుత్తి అనంతపురం వెళ్లడానికి తన వంతుగా ఒక బస్సును ఏర్పాటు చేస్తాను అని హామీ ఇచ్చారు మీరు ఎవరెవరు పుణ్యక్షేత్రానికి వెళ్లేవారు ఉన్నారో వారు నా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కొచ్చి నా పి ఏ లను కలవాల్సిందిగా చెప్పారు. అదేవిధంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నాలుమూలల నుండి గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యాగాని ఉద్యోగానికి సన్నద్ధం కావడానికి విచ్చేస్తారు వారికి మీ గిరిజన భవన్ లో ఒక రీడింగ్ రూమ్ను ఏర్పాటు చేయండి ఆ రీడింగ్ రూమ్ లో నా వంతుగా కూడా సహాయ సహకారాలు అందిస్తానని మాట్లాడడం జరిగింది, మరియు త్వరలోనే గిరిజన భవన్ కు బోరు వేయించి నీళ్ల సౌకర్యం కూడా కేటాయిస్తాను అని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. మీరందరూ ఐక్యంగా ఉండి మీరందరూ విద్యావంతులు మీ మీ గిరిజన జాతికి కేంద్ర మరియు రాష్ట్ర సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి చెందే విధంగా వారిని మీరు జాగృతి చేయాల్సిన అవసరం చాలా ఉందని ఈ సందర్భంగా మహబూబ్నగర్ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇప్పుడు మీరు నూతన కమిటీ ఏర్పాటు చేసుకున్న సందర్భంగా మీ కమిటీ ఆధ్వర్యంలోని ఫిబ్రవరి మొదటి వారంలో మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించిన 17 మండలాల గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులతో 300 మందితో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. మహబూబ్నగర్ జిల్లా గిరిజన సేవా సంఘం గౌరవాధ్యక్షులు- కే.రామచందర్ నాయక్ గిరిజన సేవా సంఘం సీనియర్ నాయకులు- కూతాటి రమణయ్య ఎరుకల ఎస్ ఎల్ ఎన్ ఎస్ దేవాలయ బోర్డు మెంబర్ రుడవత్ రమేశ్ నాయక్ గిరిజన విద్యార్థి సేవా సంఘం- ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రామావత్ రవి రాథోడ్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఉద్యో ఉద్యోగులు .సత్య%శీ% నాయక్ .పాండు నాయక్ గోర్ సేన జిల్లా అధ్యక్షుడు .చత్రపతి నాయక్ గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్య రమేష్ నాయక్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రచార కార్యదర్శి ఎం.రఘువీర్ సింగ్ గిరిజన సేవా సంఘం మహబూబ్నగర్ జిల్లా నాయకులు .తిరుపతి నాయక్ జైనల్లీపూర్ ఎంపిటిసి సుమిత్ర మనోహర్ నాయక్ గిరిజన విద్యార్థి సేవా సంఘం ట్రెజరర్ వి.కిషన్ పవర్ గారు గోర్ సిక్వాడి ప్రముఖులు కే.రవీందర్ నాయక్ మహబూబ్నగర్ జిల్లా డి ఎల్ ఎచ్ ఎస్ ఎస్అధ్యక్షులు డి.రాజు నాయక్ ఢాడి వివిధ పార్టీల గిరిజన నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి నాయకున్ని అవమాన పరచడం తగదు

- హైద్రాబాద్‌కు ధీటుగా మహబూబ్‌నగర్ అభివృద్ధి

మీడియా సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోరమోని నర్సింహులు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** హైద్రాబాద్‌కు ధీటుగా మహబూబ్‌నగర్ పట్టణాన్ని అభివృద్ధి చేసిన ఘనత టిఆర్‌యస్ ప్రభుత్వానికే దక్కిందని మాజీ మున్సిపల్ చైర్మన్ కోరమోని నర్సింహులు అన్నారు. మహబూబ్‌నగర్‌లో అవిశ్వాస తీర్మాణం పెట్టి తమను పదవి నుండి దింపడం వెనక కాంగ్రెస్ కుట్ర ఉందన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతిలో కీలుబొమ్మగా మారి డమ్మీ చైర్మన్‌గా పనిచేస్తున్నానని బిసి నాయకుడినైన తనను అవమాన పరుచడం తగదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే తీరు పై విచారం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి మహబూబ్ నగర్ పురపాలిక అభివృద్ధికి పనిచేసాను అన్నారు. డమ్మీ చైర్మన్ అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నా పై మాట్లాడుతున్నారు. రాత్రికి రాత్రి పార్టీలు మారె మీరు నాపై విమర్శలు చేయడం తగదు. అవినీతికి అవకాశం లేకుండా పని చేశాను. బీసీలని అవమానించే విధంగా మాట్లాడితే మా సంఘాలు చూస్తూ ఊరుకోవు అన్నారు. మహబూబ్ నగర్ కౌన్సిలర్ లు అన్ని విధాలుగా లబ్ది పొంది కాంగ్రెస్ పార్టీలోకి వెల్లినట్లు ఆరోపించారు. సమావేశంలో ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.